# Official Spokesperson’s response to media queries regarding OIC General Secretariat’s Press Release on Jammu & Kashmir

August 05, 2022

# జమ్ము & కాశ్మీర్‌పై ఓఐసీ జనరల్ సెక్రటేరియట్ పత్రికా ప్రకటనకు సంబంధించి మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

ఆగస్ట్ 05, 2022

**జమ్ము & కాశ్మీర్‌పై ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోఆపరేషన్ (ఓఐసీ) జనరల్ సెక్రటేరియట్ పత్రికా ప్రకటనకు సంబంధించి మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

“జమ్ము & కాశ్మీర్‌పై ఓఐసీ జనరల్ సెక్రటేరియట్ ఈ రోజు విడుదల చేసిన ప్రకటన మతోన్మాదానికి తావిస్తోంది.

జమ్ము & కాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం అనేది ఎప్పటికీ కూడా భారతదేశంలో అంతర్భాగంగా ఇంకా విడదీయలేని భాగంగానే ఉంటుంది. సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న మార్పులు మూడేళ్ల క్రితం చోటు చేసుకున్న ఫలితంగా, నేడు ఈ ప్రాంతం సామాజిక-ఆర్థిక వృద్ధి అలాగే అభివృద్ధి యొక్క ప్రయోజనాలను పొందుతోంది.

అయితే, ఓఐసీ జనరల్ సెక్రటేరియట్ మాత్రం మానవ హక్కులను పదే పదే ఉల్లంఘించే వారి యొక్క, అలాగే సీమాంతర, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేదిగా అపఖ్యాతి పాలైన వారి యొక్క ఆదేశానుసారం జమ్ము & కాశ్మీర్‌పై ప్రకటనలను జారీ చేస్తూనే ఉంది.

ఇటువంటి ప్రకటనలు, ఓఐసీని అంతర్జాతీయ ఉగ్రవాదం ద్వారా మతపరమైన అజెండాను అమలు చేసేందుకు అంకితమైన సంస్థగా మాత్రమే బహిర్గతం చేస్తాయి.

**న్యూఢిల్లీ**
**ఆగస్ట్ 05, 2022**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.